
పొగాకు వాడకం వల్ల కలిగే అనార్థలను వివరిస్తున్న డీఎంహెచ్‌ఓ ఉమాగౌరి

పొగాకుకు దూరంగా ఉండాలి

● జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి

కూకట్‌పల్లి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు పొగాకుతో తయారయ్యే పదార్థాలకు దూరంగా ఉండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి అన్నారు. కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పొగాకు వాడకం వల్లే కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ, పొగాకు వాడకం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. ప్రతి పాఠశాల వద్ద 300 మీటర్ల వరకు పొగాకు నిషేధిత ప్రాంతంగా గుర్తించాలని సూచించారు. పొగాకు రహిత భారతదేశమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో పొగాకు వాడకం నిషేధిస్తామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శర్మ, దామోదర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, సుజాత, సక్కుభాయ్ తదితరులు పాల్గొన్నారు.


ఆరో ఫేజ్‌లో విద్యుత్ సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఈ చంద్రశేఖర్

విద్యుత్ సమస్యల పరిష్కారానికే 'బస్తీబాట'

● టీజీఎస్పీడీసీఎల్ సైబర్‌సిటీ ఎస్ఈ చంద్రశేఖర్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు టీజీఎస్పీడీసీఎల్ సైబర్‌సిటీ ఎస్ఈ చంద్రశేఖర్ తెలిపారు. బస్తీబాట కార్యక్రమంలో భాగంగా గురువారం వసంతనగర్ సెక్షన్ పరిధిలో ఆయన పాల్గొన్నారు. ఆరోఫేజ్, భగత్ సింగ్‌నగర్, ఎన్ఆర్ఎస్‌ఏ కాలనీ అసోయేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని ఎస్ఈ తెలిపారు. ఎన్ఆర్ఎస్‌ఏలో ఓహెచ్ లైన్ ఏబీ కేబుల్, ఆరోఫేజ్‌లో 33కేవీ లైన్ ఓహెచ్ నుంచి యూజీ కేబుల్ కన్వర్షన్ ప్రతిపాదనలకు వెంటనే చర్యలు తీసుకుంటామని ఎస్ఈ హామీనిచ్చారు. కార్యక్రమంలో ఏడీఈ ఆదినారాయణ, ఏఈ వాణి, ఎస్ఏఓ రామ్మోహన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ గేటెడ్ కమ్యూనిటీలోని వరసిద్ధి వినాయక దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. గురువారం హోమం, 108 కలశాల్లో పంచామృతాలతో మహాఅభిషేకం కార్యక్రమం నిర్వహించారు. మహాహారతి, మంత్రపుష్పం అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.


జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకుడు తిరుపతియాదవ్ తదితరులు

జలమండలి ఎండీని కలిసిన బీజేపీ నాయకులు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లిలో డ్రైనేజీ, తాగునీటి పనులకు నిధులు మంజూరు చేయాలని బీజేపీ నాయకులు అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం బీజేపీ నాయకుడు తిరుపతియాదవ్ జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వివిధ పనులకు సంబంధించిన ప్రపోజల్స్‌పై ఎంపీ ఈటల రాజేందర్ రాసిన లేఖను ఎండీకి అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతియాదవ్ మాట్లాడుతూ, పనులకు కావాల్సిన రూ. 2.05కోట్ల నిధులను మంజూరు చేసేందుకు ఎండీ సుముఖత వ్యక్తం చేశారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యమూర్తి, అశోక్, రమేష్, అరుణ్, రాజు, మల్లేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులు

ఢిల్లీలో 'బచ్‌పన్' విద్యార్థుల సత్తా

అమీర్‌పేట, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో కూకట్‌పల్లి రామయ్యనగర్ బచ్‌పన్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అకాడమిక్ హైట్స్ పాఠశాల 12వ వార్షికోత్సవ మెగా కాంపిటీషన్ పోటీలను జాతీయ స్థాయిలో ఈ నెల 5 నుంచి 7 వరకు మూడు రోజుల పాటు నిర్వహించారు. ఢిల్లీలో జరిగిన రోబోటిక్స్, అకాడమిక్, స్పోర్ట్స్, ఫైన్ ఆర్ట్స్ పోటీలలో బచ్‌పన్ పాఠశాల నుంచి 32 మంది విద్యార్థులు పాల్గొనగా.. అందులో 30మంది విద్యార్థులు మెడల్స్ సాధించారు. వీరు సాధించిన పతకాలలో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్‌లు ఉన్నాయి. పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రెజ్లింగ్ చాంపియన్ బజరంగ్ పుణ్యా విద్యార్థులకు పథకాలను అందజేశారు. విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులు, వారికి శిక్షణను ఇచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి అభినందించారు.


ఓటు చోరీపై అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ నేత శ్రీనివాసరావు

ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదం

హైదర్‌నగర్: ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదమని, దాన్ని అరికట్టడంలో ప్రతీ పౌరుడు భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ ఆల్విన్‌కాలనీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆల్విన్‌కాలనీలో ఓటుచోరీపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యాన్ని బలహీన పర్చడం నేరమని.. ఓటరు తన హక్కును వినియోగించే అవకాశం కోల్పోతే ప్రజాస్వామ్య విలువలు క్షీణిస్తాయన్నారు. కార్యక్రమంలో హమీద్‌షరీఫ్, వేణు, భాస్కర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణ గాలికి!

● రోడ్లపైనే వాహనాల పార్కింగ్
● పట్టించుకోని పోలీసులు
● రైతుబజార్ వద్ద కఠినం.. మిగతా రోడ్లపై మౌనం


రైతుబజార్ వద్ద వాహనదారులకు చలాన్లు వేస్తున్న ట్రాఫిక్ పోలీసులు


కేపీహెచ్‌బీ రోడ్ నంబర్-1లో రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్‌ను నియంత్రించడంలో కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసులు విఫలమవుతున్నారు. చలాన్లపై దృష్టి సారించిన పోలీసులు రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రైతుబజార్‌కు వచ్చే వాహనదారులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మిగతా ప్రాంతాల్లో ఒకలా.. రైతు బజార్ వద్ద మరోలా అంటూ స్థానికులు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇష్టారీతిగా పార్కింగ్...

కేపీహెచ్‌బీ కాలనీలోని పలు ప్రాంతాల్లో వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేస్తున్నారు. కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1, 4లో రోడ్లపైనే పలువురు వాహనదారులు కార్లు, బైకులు పార్కింగ్ చేస్తున్నారు. ఆ ప్రాంతాల్లో గంటల తరబడి వాహనాలను పార్కింగ్ చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసుల నిర్లక్ష్య వైఖరి కారణంగా కేపీహెచ్‌బీ రోడ్ నంబర్-1 నుంచి జేఎన్‌టీయూ రోడ్డు వరకు అలాగే నాలుగో ఫేజ్, ఏడో ఫేజ్, తొమ్మిదో ఫేజ్ ప్రాంతాల్లో వాహనదారులు రాకపోకలు సాగించడానికి నరకయాతన పడుతున్నారు. ఇటీవల హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులు, ఉద్యోగుల వాహనాలను తీసుకెళ్తున్న పోలీసులకు అదే సమయంలో హాస్పిటల్స్ ముందు ఖరీదైన లగ్జరీ కార్లు ఎందుకు కదిలించలేకపోతున్నారు. టెంపుల్ బస్టాపు ప్రాంతాల్లోని హాస్టల్స్, మీసేవా రోడ్డులోని చికెన్ పకోడీ సెంటర్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

రైతుబజార్ వద్ద చలాన్లు..

రైతుబజార్‌కు వచ్చామంటే వాహనానికి చలాన్ పడడం ఖాయమంటున్నారు పలువురు వాహనదారులు. ట్రాఫిక్ ఉన్నా లేకపోయినా రైతుబజార్ వద్ద చలాన్లు వేయడం, రోడ్డుపై పెట్టారన్న కారణంతో వాహనాలను తరలించడం నిత్యకృత్యంగా మారింది. ఇది ఒకింత మంచికే అయినప్పటికీ ఇదే రూల్‌ను అన్ని చోట్ల ఎందుకు పాటించడం లేదని పలువురు పోలీస్ బాస్‌లను ప్రశ్నిస్తున్నారు. రైతుబజార్‌లోకి వెళ్లి వచ్చేలోపు వాహనాలను ఎత్తుకెళ్తున్న పోలీసులు, మిగతా చోట్ల గంటల తరబడి రోడ్ల పైనే కార్లు, బైక్‌లు ఇష్టారాజ్యంగా నిలుపుతున్నా కన్పించడం లేదా? మాముళ్ల మత్తులో అటువైపు చూడడానికి ఇష్టపడడం లేదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు తమ వ్యవహార శైలి మార్చుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ రోడ్లపై పార్కింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.



ఎమ్మెల్సీ నవీన్‌రావు, ఎమ్మెల్యే కృష్ణారావులను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

పోలీసు నిర్బంధాలు బీఆర్ఎస్‌కు కొత్తకాదు

● ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌కు పోలీసుల గృహ నిర్బంధాలు కొత్తకాదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ చలో బస్ భవన్ పిలుపు మేరకు గురువారం బస్‌భవన్ వెళ్లడానికి సిద్ధమైన ఎమ్మెల్యే సహా కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కో ఆర్డినేటర్ సతీష్‌అరోరాతో పాటు పలువురు పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. బస్‌భవన్‌లో మెమోరండం ఇవ్వడానికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేయడం ఎంత వరకు సబబని పోలీసులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రభుత్వం పునరాలోచించి పెంచిన చార్జీల నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ విభాగం డివిజన్ అధ్యక్షుడు గౌసుద్దీన్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు బస్‌భవన్‌కు వెళ్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రావును పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు.


కార్పొరేటర్ నర్సింహను హౌస్ అరెస్టు చేసిన బోయినపల్లి పోలీసులు

కార్పొరేటర్ హౌస్ అరెస్ట్

ఓల్డుబోయినపల్లి: ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు సరికాదని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు బస్‌భవన్‌కు వెళ్లడానికి సిద్ధమైన కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌ను గురువారం బోయినపల్లి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం హౌస్ అరెస్ట్ చేయడం సరికాదని కార్పొరేటర్ అన్నారు.

త్వరలో అభివృద్ధి పనులు పూర్తి: ఎమ్మెల్యే గాంధీ


ఎమ్మెల్యే గాంధీతో హఫీజ్‌పేట ప్రకాష్‌నగర్‌కాలనీ ఉప్పర సంఘం నాయకులు

మియాపూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): అసంపూర్తిగా మిగిలి పోయిన అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తిచేస్తామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం గోపన్‌పల్లి విలేజ్ వాసులు, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో పాటు కలిసి గోపనపల్లిలో పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, త్వరలో గోపన్‌పల్లి విలేజ్‌లో పర్యటిస్తానని, వీలైనంత త్వరలో రోడ్డు పనులను ప్రారంభిస్తామని హామీనిచ్చారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అవసరమున్న చోట రోడ్లు, పైప్ లైన్‌లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులను త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, తమకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్, యాదగిరి గౌడ్, అనిల్, నర్సింహ, శ్రీరామ్ రెడ్డి, నర్సింగరావు, సత్యనారాయణ, జితేందర్, రాజేందర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

సగర సంఘం 'కమ్యూనిటీహాల్'కు సహకరించండి

హైదర్‌నగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట డివిజన్ ప్రకాష్‌నగర్ కాలనీకి చెందిన సగర (ఉప్పర) సంఘం వాసులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం అసోసియేషన్ సభ్యులు, సీనియర్ నాయకులు బాలింగ్ గౌతంగౌడ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పర సంఘం నాయకులు మాట్లాడుతూ, హఫీజ్‌పేట పరిసర ప్రాంతంలో 300 కుటుంబాలకు పైగా సగరులు నివసిస్తున్నారని, వారికి ఆమోదయోగ్యమైన కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తనవంతు సహాయక సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సగర సంఘం అధ్యక్షుడు వెంకట్రాములుసాగర్, గౌరవ అధ్యక్షుడు లక్ష్మీనారాయణసాగర్, తిరుపతయ్యసాగర్, రంగయ్యసాగర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

'ఫీజు బకాయిలు విడుదల చేయండి'


రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నేత రవికుమార్

హైదర్‌నగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కొడాలి రవి కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. 2022-23, 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించి సుమారు రూ.8వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్నాయని, బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 35, బెండకాయ 35, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 40, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజీ 21, బీన్స్ 55, క్యారెట్ 50, గోబిపువ్వు 30, దొండకాయ 35, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 55, బీట్‌రూట్ 40, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 42, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.55, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

● టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాగిరెడ్డి



ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల నాగిరెడ్డి గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆయన శాలువాతో సత్కరించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

- బాలానగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి)

● బోర్డు మార్చరూ..?



సికింద్రాబాద్ నుంచి బోరబండకు 10వై, వై, ఎఫ్, 10ఎఫ్ నంబర్లతో పలు సర్వీసులు ఉన్నాయి. అందులో కొన్ని సికింద్రాబాద్ నుంచి బోరబండ మీదుగా పర్వత్‌నగర్ వరకు వెళ్తున్నాయి. కానీ ఆర్టీసీ అధికారులు పర్వత్‌నగర్ బోర్డు పెట్టకపోవడంతో ప్రయాణికులు బస్సు ఎక్కడం లేదు. అధికారులు స్పందించి పర్వత్‌నగర్ దాకా వచ్చే బస్సులకు బస్సు బోర్డులో ఆ పేరు పెట్టాలంటూ ప్రయాణికులు కోరుతున్నారు.

- అల్లాపూర్, ఆంధ్రజ్యోతి



భెల్‌చౌరస్తా నుంచి నల్లగండ్ల పెద్దచెరువు వరకు సాగుతున్న నాలా పనులు

అడుగడుగునా అడ్డంకులే..!

నత్తనడకన భెల్‌చౌరస్తా- నల్లగండ్ల పెద్దచెరువు నాలా పనులు

గచ్చిబౌలి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని భెల్‌చౌరస్తా నుంచి నల్లగండ్ల పెద్దచెరువు వరకు గల నాలా విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. పనులకు అడ్డు వస్తుందని ప్రాజెక్టు అధికారులు ఓ భవనం ప్రహరీ కూల్చడంతో వివాదం తారాస్థాయికి చేరుకుంది. దీంతో వారు కోర్టు నుంచి స్టే తీసుకురావడం తో తాత్కాలికంగా పనులు నిలిపేశారు. అయితే నాలా కింది భాగంలో పనులు జరుగుతున్న తీరును పరిశీలిస్తే అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఒక రకంగా నాలా కబ్జాదారులకు అనుకూలంగానే పనులు జరుగుతున్నాయని తెలుస్తోంది. అధికారులు ఆక్రమణ దారులకు నోటీసులు ఇచ్చిన ఆస్తులను కొన్నింటినే కూల్చడంతో స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

మట్టి తరలింపులో అలసత్వం

"పనులపై అధికారులకు స్పష్టత లేదు. ఇష్టానుసారం చేస్తున్నారు. ఒక కొలతలు లేవు, వారికి అనుకూలంగా ఉన్న వారి చోట ఒకలాగా వ్యవహరిస్తున్నారు. కొంతమందికి లాభం చేకూర్చుతూ. మరికొంతమందికి నష్టం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు సక్రమంగా జరిగేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలి.

- రామస్వామియాదవ్, మాజీ కౌన్సిలర్

మట్టిని తొలగిస్తాం

"నాలా మధ్యలో ఉన్న మట్టిని తొలగిస్తున్నాం. పనులు జరుగుతున్నాయి. జూలై వరకు సమయం ఉంది. అప్పటి వరకు పూర్తి చేస్తాం. పనులు జరుగుతున్న సమయంలో మధ్యలో కొన్ని సమస్యలు తలెత్తడంతో ఆలస్యం జరిగింది. గడువులోగా పూర్తి చేస్తాం.

- శ్రీనాథ్, ఈఈ

నాటుసారా అమ్ముతున్న ఇద్దరి అరెస్ట్

● 10 లీటర్ల నాటుసారా స్వాధీనం

చందానగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): నాటుసారా అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10లీటర్ల నాటుసారా, స్కూటర్‌ను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన గురువారం లింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నానక్‌రాంగూడకు చెందిన బజార్ వాలె కిషన్‌సింగ్, అతని భార్య బజార్‌వాలె రేఖబాయి కొన్ని రోజుల నుంచి ధూల్‌పేట నుంచి నాటుసారా తీసుకువచ్చి నానక్‌రాంగూడ్‌లోని లేబర్ బస్తీలో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. గురువారం ధూల్‌పేట్‌కు చెందిన చెందిన రాధికబాయి, శంకర్ 10 లీటర్ల నాటుసారా కొనుగోలు చేసి నానక్‌రాంగూడలోని లేబర్‌కాలనీలో లీటర్‌కు రూ.400కు అమ్ముతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10లీటర్ల నాటుసారా, స్కూటర్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.



అధికారులకు సమస్యలను వివరిస్తున్న స్థానికులు

'సెంట్రల్ పార్కు'లో విద్యుత్ అధికారుల బస్తీ బాట

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి గ్రామంలోని సెంట్రల్ పార్కు కాలనీలో విద్యుత్ డీఈ జాన్ పోతరాజు, ఏడీఈ శ్రీకాంత్ గురువారం బస్తీ బాట నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఫిర్యాదు చేసిన సమస్యలను శ్రద్ధగా విని వాటిని పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వారంలో మూడు రోజులు బస్తీ బాట ఉంటుందని, ఆ మూడు రోజుల్లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



అధికారులకు సమస్యలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

ఊర చెరువును బాగు చేయాలి: కూన

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఊర చెరువు సుందరీకరణతో పాటు దూలపల్లి రోడ్డును బాగు చేయాలని కోరుతూ పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఎన్‌సీ నర్సింహారెడ్డి, ఎస్ఈ వెంకటేశ్వర్లును మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ గురువారం కలిశారు. కొంపల్లి మున్సిపల్‌లోని ఊర చెరువు సుందరీకరణ చేపడితే ఎంతో మందికి అందుబాటులో ఉంటుందని, దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఇండస్ట్రియల్ ఏరియా కమాన్ వరకు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారిందన్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు శ్రీశైలంగౌడ్ వివరించారు. తన వినతికి సానుకూలంగా స్పందించిన డిప్యూటీ ఈఎన్‌సీ నర్సింహారెడ్డి, ఎస్ఈ వెంకటేశ్వర్లు తక్షణమే నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చినట్లు శ్రీశైలంగౌడ్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్ ఉన్నారు.



కమిషనర్ కృష్ణారెడ్డిని ప్రశ్నిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలంయాదవ్

శంకుస్థాపనలు చేస్తుంటే మీరేం చేస్తున్నారు?

● కొంపల్లి మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించిన మాజీ చైర్మన్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్నామని కొలన్ హన్మంత్ రెడ్డి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు ఎలా శంకు స్థాపనలు చేస్తారని, ఆయన చేస్తుంటే మీరేం చేస్తున్నారని కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డిని మాజీ మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్ గురువారం ప్రశ్నించారు. ఈ సందర్భంగా శ్రీశైలంయాదవ్ మాట్లాడుతూ, ఈనెల 6న కొంపల్లిలో రూ. 40 లక్షల విలువైన బీటీ రోడ్డు పనులకు హన్మంత్‌రెడ్డి శంకు స్థాపన చేశారని, ఇన్‌చార్జి పేరుతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటే అధికారులు పట్టించుకోకుండా వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ప్రొటోకాల్‌ను విస్మరించడం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమేనని, మళ్లీ శంకు స్థాపనలు చేస్తే మేడ్చల్‌జిల్లా కలెక్టర్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తామని హెచ్చరించారు. మాజీ చైర్మన్ వెంట కొంపల్లి పట్టణ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

గాలి వస్తే ఊగుతోంది!

● చింతల్‌లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం



ఒరిగిన విద్యుత్ స్తంభం

కుత్బుల్లాపూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ కాలనీలో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. ఇంటి నెంబర్ 5-422 సమీపంలో పదేళ్ల క్రితం స్థానికుల అవసరాల కోసం స్తంభాన్ని నాటి విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టారు. అయితే సిమెంట్ స్తంభం కావడంతో శిథి లా వస్థకు చేరుకుని పక్కకు ఒరిగిపోయింది. భారీ గాలులు వీచినప్పుడు స్తంభం ఊగుతోందని, ఎప్పుడు కూలి ఎవరిపై పడుతుందోనని ఆందోళనకు గురవుతున్నామని స్థానికులు చెప్తున్నారు. విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యను పరిష్కరించడంలేదని, ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదం జర గకముందే కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆకులు రాలుతున్నాయని చెట్టును కొట్టేశారు!



కొట్టివేసిన మామిడి చెట్టు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ కాకతీయనగర్‌లో పచ్చని చెట్టును నిర్దాక్షిణ్యంగా నరికించారు. మోడల్ అపార్ట్‌మెంట్ రోడ్డులో ఓ ఇంటి ముందు భారీ మామిడి చెట్టు ఉంది. నిత్యం ఆకులు రాలుతున్నాయని గురువారం ఆ చెట్టును కొట్టి వేయించారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చని చెట్టును ఇలా నరికివేయించిన వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటే మరోసారి ఎవ్వరూ చెట్లను నరికించరని పలువురు అభిప్రాయ పడుతున్నారు. సదరు వ్యక్తితో కాలనీ మొత్తం చెట్లను నాటించి, వాటిని పరిరక్షించే బాధ్యతను అప్పగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

గ్యాస్ లీకై స్వల్ప అగ్నిప్రమాదం

జీడిమెట్ల, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉషోదయ కాలనీలో గల వినాయక రెసిడెన్సీలో సునీత అనే గృహిణి తమ ఫ్లాట్‌లో వంట చేస్తుండగా గ్యాస్ లీకై మంట లంటుకున్నాయి. సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోయినా స్వల్పంగా ఆస్తినష్టం సంభవించింది.

ఇలా తవ్వి వదిలేస్తే ఎలా?

● డ్రైనేజీ నిర్మాణం కోసం రోడ్డును తవ్వి మట్టి కుప్పలు పోసిన వాటర్ వర్క్స్ సిబ్బంది

● రాకపోకలకు కాలనీవాసుల అవస్థలు



రోడ్డును తవ్వి అడ్డంగా పోసిన మట్టి



జీడిమెట్ల,అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): వాటర్ వర్క్స్ అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 20 రోజుల క్రితం డ్రైనేజీ నిర్మాణం కోసమని కాలనీలోని రోడ్డును తవ్వి రోడ్డుపైనే మట్టికుప్పలు పోశారు. ఇప్పటి వరకు కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలోకి వచ్చే బస్సు, వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని కాలనీ మాజీ అధ్యక్షుడు ఆలూరి శేషాచారి తెలిపారు. డ్రైనేజీ నిర్మాణ పనుల్లో జాప్యంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు, కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని ఆయన వాపోయారు. బస్సులు కాలనీలోకి రాకపోవడంతో వృద్ధులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో సత్వరం డ్రైనేజీ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



షెల్టర్ నుంచి ఇబ్బంది పడుతూ రోడ్డుపైకి వస్తున్న మహిళ

బస్ షెల్టర్‌లోకి వెళ్లేదెలా?

● చింతల్‌లో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): చింతల్‌లో షాపూర్‌నగర్ వెళ్లే బస్టాండ్‌లో ప్రయాణికులకు నీడ కల్పించేందుకు ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌లోకి వెళ్లేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్ షెల్టర్ గద్దెతో పాటు రోడ్డు కూడా ఎత్తుగా ఉండగా, మధ్యలో వరద నీరు వెళ్లేందుకు కాలువలా మారింది. దీంతో షెల్టర్‌లోకి వెళ్లేందుకు ప్రయాణికులు విన్యాసాలు చేయాల్సిన వస్తోంది. వృద్ధులైతే నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు, షెల్టర్‌ల మధ్యలో ఉన్న కాలువలో పైపలు వేయించి సిమెంట్‌తో మెట్లు కట్టిస్తే ఇబ్బందులు తొలగిపోతాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన: ఎమ్మెల్యే



ఎమ్మెల్యే వివేకానంద్‌తో పాటు నాయకులను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అసమర్థ, అరాచక పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ విమర్శించారు. ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ చలో బస్సు భవన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యేను వివేకానంద్‌ను, బీఆర్ఎస్ నాయకులను జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఎమ్మెల్యే నివాసంలో పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఎమ్మెల్యే నివాసంలోను, జీడిమెట్లలోను కొందరు బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ తీరుపై చేపట్టిన నిరసనలను అణిచి వేస్తే మరింత ఉధృతమవుతాయని అన్నారు. పోలీసుల నిర్బంధాలతో ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను అడ్డుకోవచ్చు కానీ, ప్రజల ఆవేశాన్ని, కోపాన్ని ఆపలేదన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని బస్సు చార్జీలను పెంచడం చూస్తుంటే , ఒక చేతితో ఇస్తూనే , మరో చేతితో ప్రభుత్వం లాగేసుకుంటోందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే పెంచిన బస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఓటు పవిత్రమైన హక్కు: హన్మంత్‌రెడ్డి

దుండిగల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రజాస్వామ్యంలో ఓటు ఒక పవిత్రమైన హక్కు అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. మేడ్చల్‌లోని డీసీసీ కార్యాలయంలో జరిగిన ఓటు చోరీ సంతకాల సేకరణ, అవగాహన కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు మహిపాల్‌రెడ్డి, భూపతిరెడ్డి,గ్రంథాలయ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. ఓటు చోరీని అరికట్టడంలో ప్రతీ పౌరుడు బాధ్యతగా వ్యవహించాలన్నారు . 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డును తవ్వారు.. ప్యాచ్‌వర్క్ మరిచారు!



ప్రధాన రహదారిలో తవ్విన గుంతతో కంకర తేలిన రోడ్డు

షాపూర్‌నగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నిలుస్తున్న వర్షపునీరు, మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు రోడ్డును తవ్వి పైపులు వేసిను అధికారులు.. ఆ తర్వాత ప్యాచ్‌వర్కు పనులు వదిలేయడంతో వాహనదారులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. గాజులరామారం ప్రధాన రహదారిలోని రామారం వైన్స్ ముందు చిన్నపాటి వర్షానికే రోడ్డు చెరువులా మారడంతో ఆ నీటిని రోడ్డుపై నుంచి తొలగించేందుకు రోడ్డుకు అడ్డంగా తవ్వి పైపులు వేశారు. దిగువన ఉన్న సంజయ్ గాంధీనగర్‌లోని ఓరోడ్డులో మ్యాన్‌హోల్ కట్టి దానిలోకి కలిపారు. సమస్య తీరినా తవ్విన రోడ్డుకు ప్యాచ్‌వర్కు పనులు మరిచారు. పనులు చేసి రెండు వారాలు గడుస్తున్నా తవ్విన గుంతను మట్టితో నింపి వదిలేశారు. దీంతో రోడ్డుపై రాళ్లుతేలి వాహనదారులు ప్రమాదా లకు గురవుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్ తక్షణమే ప్యాచ్‌వర్క్ పనులు చేయాలని కోరుతున్నారు.

సారా అమ్ముతున్న ఇద్దరి అరెస్ట్

చందానగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): నాటుసారా అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10లీటర్ల నాటుసారా, స్కూటర్‌ను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన గురువారం లింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నానక్‌రాంగూడకు చెందిన బజార్ వాలె కిషన్‌సింగ్, అతని భార్య బజార్ వాలె రేఖబాయి కొన్ని రోజుల నుంచి ధూల్‌పేట నుంచి నాటుసారా తీసుకువచ్చి నానక్‌రాంగూడ్‌లోని లేబర్ బస్తీలో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. గురువారం ధూల్‌పేట్‌కు చెందిన చెందిన రాధికబాయి, శంకర్ 10 లీటర్ల నాటుసారా కొనుగోలు చేసి నానక్‌రాంగూడలోని లేబర్‌కాలనీలో లీటర్‌కు రూ.400కు అమ్ముతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10లీటర్ల నాటుసారా, స్కూటర్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

పొగాకుకు దూరంగా ఉండాలి

● జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి

కూకట్‌పల్లి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు పొగాకుతో తయారయ్యే పదార్థాలకు దూరంగా ఉండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి అన్నారు. కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పొగాకు వాడకం వల్లే కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ, పొగాకు వాడకం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. ప్రతి పాఠశాల వద్ద 300 మీటర్ల వరకు పొగాకు నిషేధిత ప్రాంతంగా గుర్తించాలని సూచించారు.



రైతుబజార్ వద్ద వాహనదారులకు చలాన్లు వేస్తున్న ట్రాఫిక్ పోలీసులు



కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో పార్కింగ్ చేసిన వాహనాలు

ట్రాఫిక్ నియంత్రణ గాలికి!

● రోడ్లపైనే వాహనాల పార్కింగ్ ● పట్టించుకోని పోలీసులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్‌ను నియంత్రించడంలో కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసులు విఫలమవుతున్నారు. చలాన్లపై దృష్టి సారించిన పోలీసులు రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రైతుబజార్‌కు వచ్చే వాహనదారులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మిగతా ప్రాంతాల్లో ఒకలా.. రైతుబజార్ వద్ద మరోలా అంటూ స్థానికులు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇష్టారీతిగా పార్కింగ్...

కేపీహెచ్‌బీ కాలనీలోని పలు ప్రాంతాల్లో వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేస్తున్నారు. కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1, 4లో రోడ్లపైనే పలువురు వాహనదారులు కార్లు, బైకులు పార్కింగ్ చేస్తున్నారు. ఆ ప్రాంతాల్లో గంటల తరబడి వాహనాలను పార్కింగ్ చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసుల నిర్లక్ష్య వైఖరి కారణంగా కేపీహెచ్‌బీ రోడ్ నంబర్-1 నుంచి జేఎన్‌టీయూ రోడ్డు వరకు అలాగే నాలుగో ఫేజ్, ఏడో ఫేజ్, తొమ్మిదో ఫేజ్ ప్రాంతాల్లో వాహనదారులు రాకపోకలు సాగించడానికి నరకయాతన పడుతున్నారు. ఇటీవల హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులు, ఉద్యోగుల వాహనాలను తీసుకెళ్తున్న పోలీసులకు అదే సమయంలో హాస్పిటల్స్ ముందు ఖరీదైన లగ్జరీ కార్లు ఎందుకు కదిలించలేకపోతున్నారు. టెంపుల్ బస్టాపు ప్రాంతాల్లోని హాస్టల్స్, మీసేవా రోడ్డులోని చికెన్ పకోడీ సెంటర్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

రైతుబజార్ వద్ద చలాన్లు..

రైతుబజార్‌కు వచ్చామంటే వాహనానికి చలాన్ పడడం ఖాయమంటున్నారు పలువురు వాహనదారులు. ట్రాఫిక్ ఉన్నా లేకపోయినా రైతుబజార్ వద్ద చలాన్లు వేయడం, రోడ్డుపై పెట్టారన్న కారణంతో వాహనాలను తరలించడం నిత్యకృత్యంగా మారింది. ఇది ఒకింత మంచికే అయినప్పటికీ ఇదే రూల్‌ను అన్ని చోట్ల ఎందుకు పాటించడం లేదని పలువురు పోలీస్ బాస్‌లను ప్రశ్నిస్తున్నారు. రైతుబజార్‌లోకి వెళ్లి వచ్చే లోపు వాహనాలను ఎత్తుకెళ్తున్న పోలీసులు, మిగతా చోట్ల గంటల తరబడి రోడ్ల పైనే కార్లు, బైక్‌లు ఇష్టారాజ్యంగా నిలుపుతున్నా కన్పించడం లేదా? మామూళ్ల మత్తులో అటువైపు చూడడానికి ఇష్టపడడం లేదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

పురాతన పైప్‌లైన్ వ్యవస్థతో అవస్థలు

● జనాభాకు అనుగుణంగా లేని పైప్‌లైన్లు

● 'సెంట్రల్ పార్కు'లో రోడ్లను ముంచెత్తుతున్న మురుగు

● దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): జనాభాకు అనుగుణంగా మురుగు నీటి పైప్‌లైన్ వ్యవస్థను అభివృద్ధి చేయకపోవడంతో కాలనీ రోడ్లపై మురుగు పారుతోంది. ఎక్కువ రోజులు మురుగు నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. కొంపల్లి మున్సిపల్‌లోని సెంట్రల్ పార్కులో కొంపల్లి గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు వేసిన మురుగు నీటి పైప్‌లైన్ నేటికీ కొనసాగుతోంది. 20 ఏళ్ల క్రితం ఏర్పడిన ఈ కాలనీ రోజు రోజుకూ అభివృద్ధి చెందుతోంది. సెంట్రల్ పార్కులో పరిమితికి మించి భవనాలు, వసతి గృహాలు, వాణిజ్య వ్యాపార సముదాయాలు నిర్మించారు. వీటి నుంచి వచ్చే మురుగు నీటి పైప్‌లైన్లను పురాతన పైప్‌లైన్‌లో కలిపారు. దీంతో మురుగునీరు పొంగి వాటర్ ట్యాంక్ సమీపంలో నిలుస్తోంది. రోజుల తరబడి ఇక్కడ మురుగు నీరు నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన వస్తోందని, ఈ నీటిలో దోమలు, ఈగలు వృద్ధి చెందడంతో అనారోగ్యం పాలవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అక్రమ మురుగు నీటి పైప్‌లైన్లకు అడ్డుకట్ట వేయడంతో పాటు వ్యాపార, వాణిజ్య సముదాయాలు, భారీ అపార్టుమెంట్ల కోసం ప్రత్యేకంగా పైప్‌లైన్ వేసి, దానిని కాలనీ మురుగు నీటి పైప్‌లైన్‌లో కలప కుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



'సెంట్రల్ పార్కు'లో పొంగుతున్న మురుగు నీరు



రోడ్డుపై పారుతున్న మురుగు

రోడ్డపై మురుగునీటి మడుగు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లోని పలు ప్రాంతాల్లో మురుగు నీటి పారుదల వ్యవస్థ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పలు చోట్ల మ్యాన్‌హోళ్ల నుంచి రహదారులపై మురుగు ప్రవాహంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. షాపూర్‌నగర్ నుంచి పైప్‌లైన్ రోడ్డులోని ఎస్ఎస్ వాటర్ ప్లాంట్ ముందు మురుగు నీరు రోడ్డుపై నిలిచి మడుగును తలపిస్తోంది. రోజూ ఉదయం ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు ఈ మురుగు నీటిలో నుంచి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు రోడ్లపై పారకుండా , నిలువ ఉండకుండా చూడాలని పలువురు వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయండి



వేంనరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న కొడాలి రవికుమార్

హైదర్‌నగర్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని గురువారం టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రవికుమార్ కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. 2022-23, 2023-24, 2024-25 విద్యాసంవత్సరాలకు సంబంధించి సుమారు రూ.8వేల కోట్లు పెండింగ్‌లో ఉండటం వల్ల ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్నాయని, బకాయిలు విడుదల చేయాలని కోరారు.



పోలీసుల అధీనంలో నిందితులు, నాటుసారా బాటిల్స్

నాటుసారా అమ్ముతున్న ఇద్దరి అరెస్ట్

10 లీటర్ల నాటుసారా, స్కూటర్ స్వాధీనం

చందానగర్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): నాటుసారా అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారివద్ద నుంచి 10లీటర్ల నాటుసారా, స్కూటర్‌ను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన గురువారం లింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. నానక్‌రాంగూడకు చెందిన బజార్ వాలె కిషన్ సింగ్, అతని భార్య బజార్‌వాలె రేఖబాయి కొన్ని రోజుల నుంచి ధూల్‌పేట నుంచి నాటుసారా తీసుకువచ్చి నానక్‌రాంగూడ్‌లోని లేబర్ బస్తీలో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. గురువారం ధూల్‌పేట్‌కు చెందిన చెందిన రాధికబాయి, శంకర్ 10 లీటర్ల నాటుసారా కొనుగోలు చేసి నానక్‌రాంగూడలోని లేబర్ కాలనీలో లీటర్‌కు రూ.400కు అమ్ముతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10లీటర్ల నాటుసారా, స్కూటర్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



ఓటు చోరీపై అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాసరావు

ఓటు చోరీ.. ప్రజాస్వామ్యానికి ప్రమాదం

హైదర్‌నగర్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదమని, దాన్ని అరికట్టడంలో ప్రతీ పౌరుడు భాగస్వామ్యం కావాలని ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆల్విన్‌కాలనీలో ఓటుచోరీ పై అవగాహన కల్పించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యాన్ని బలహీన పర్చడం నేరమని.. ఓటరు తన హక్కును వినియోగించే అవకాశం కోల్పోతే ప్రజాస్వామ్య విలువలు క్షీణిస్తాయని, ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకంగా జరగాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండీ హమీద్ షరీఫ్, రూబెన్, మోషిన్, తౌసీఫ్, వేణు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పూర్తి చేసుకున్న టూరిస్ట్ పోలీసులు

నిథమ్‌లో ముగిసిన టూరిస్ట్ పోలీసుల శిక్షణ

రాయదుర్గం, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నిథమ్‌లో టూరిస్ట్ పోలీసుల ధోరణి సెన్సిటైజేషన్‌పై వారంరోజుల శిక్షణ గురువారంతో ముగిసింది. రాష్ట్ర పర్యాటక శాఖ అధికారుల కోసం నిర్వహించిన టూరిస్ట్ పోలీసుల ధోరణి, సెన్సిటైజేషన్ పై శిక్షణలో పర్యాటక రంగంలో భద్రత, అతిథ్యం, సానుకూల అనుభవాన్ని నిర్ధారించడం, సిబ్బంది వృత్తిపరమైన సామర్థ్యాలపై అవగాహన కల్పించారు. శిక్షణ నిర్వహించడంలో నిథమ్ చేసిన ప్రయత్నాలను టీఎస్‌టీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ వి.క్రాంతి ప్రశంసించారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

చందానగర్, అక్టోబరు9(ఆంధ్రజ్యోతి): విద్యుత్ తీగలకు చెట్లకొమ్మలు అడ్డురావడంతో కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏటా లక్షల రూపాయలు వెచ్చించి అడ్డువస్తున్న చెట్ల కొమ్మలను తొలగించారు. చందానగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి గండమ్మ ఆలయం నుంచి తారానగర్ పోచమ్మ ఆలయం వరకు వచ్చే రోడ్డు దర్గా దగ్గర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు చెట్టు తీగలు అలుముకున్నాయి. దీంతో అలుముకున్న చెట్ల కొమ్మలనుంచి అర్త్ ఫేస్ కలవడంతో మంటలు వస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ను అలుముకున్న చెట్ల కొమ్మలు



చాకలి చెరువు వద్ద రోడ్డుపై చెత్తచెదారం

రోడ్డు పొడవునా చెత్తే!

చందానగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై చెత్తచెదారం కుప్పలు తెప్పలుగా వేస్తుండడంతో ప్రజలు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ నుంచి పాపిరెడ్డినగర్ కాలనీకి వెళ్లే రహదారి చాకలి చెరువు వద్ద రోడ్డుపై చెత్తచెదారం కుప్పలు తెప్పలుగా పడవేశారు. ఈ మార్గం ద్వారా నిత్యం వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. చెత్తతో వచ్చే దుర్వాసన భరించలేక బాటసారులు, వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. దీనికితోడు చాకలి చెరువులో గుర్రపు డెక్క నిండిపోవడంతో చెరువు వైపు నుంచి దుర్వాసన తోడు కావడంతో ఈ ప్రాంతం తీవ్ర దుర్గంధంగా మారింది.





భెల్‌చౌరస్తా నుంచి నల్లగండ్ల పెద్దచెరువు వరకు సా..గుతున్న నాలా పనులు

అడుగడుగునా అడ్డంకులే..!

నత్తనడకన భెల్‌చౌరస్తా- నల్లగండ్ల పెద్దచెరువు నాలా పనులు

గచ్చిబౌలి, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని భెల్‌చౌరస్తా నుంచి నల్లగండ్ల పెద్దచెరువు వరకు గల నాలా విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. పనులకు అడ్డ వస్తుందని ప్రాజెక్టు అధికారులు ఓ భవనం ప్రహరీ కూల్చడంతో వివాదం తారాస్థాయికి చేరుకుంది. దీంతో వారు కోర్టు నుంచి స్టే తీసుకురావడం తో తాత్కాలికంగా పనులు నిలిపేశారు. అయితే నాలా కింది భాగంలో పనులు జరుగుతున్న తీరును పరిశీలిస్తే అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఒక రకంగా నాలా కబ్జాదారులకు అనుకూలంగానే పనులు జరుగుతున్నాయని తెలుస్తోంది. అధికారులు ఆక్రమణ దారులకు నోటీసులు ఇచ్చిన ఆస్తులను కొన్నింటినే కూల్చడంతో స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

మట్టి తరలింపులో అలసత్వం

పనులపై అధికారులకు స్పష్టత లేదు. ఇష్టానుసారం చేస్తున్నారు. ఒక కొలతలు లేవు, వారికి అనుకూలంగా ఉన్న వారి చోట ఒకలాగా వ్యవహరిస్తున్నారు. కొంతమందికి లాభం చేకూర్చుతూ. మరికొంతమందికి నష్టం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు సక్రమంగా జరిగేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలి.

\- రామస్వామియాదవ్, మాజీ కౌన్సిలర్

మట్టిని తొలగిస్తాం

నాలా మధ్యలో ఉన్న మట్టిని తొలగిస్తున్నాం. పనులు జరుగుతున్నాయి. జూలై వరకు సమయం ఉంది. అప్పటి వరకు పూర్తి చేస్తాం. పనులు జరుగుతున్న సమయంలో మధ్యలో కొన్ని సమస్యలు తలెత్తడంతో ఆలస్యం జరిగింది. గడువులోగా పూర్తి చేస్తాం.

\- శ్రీనాథ్, ఈఈ

అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తిచేస్తాం: ఆరెకపూడి

మియాపూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): అసంపూర్తిగా మిగిలి పోయిన అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తిచేస్తామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం గోపన్ పల్లి విలేజ్ వాసులు, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో పాటు కలిసి గోపనపల్లిలో పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ, త్వరలో గోపన్ పల్లి విలేజ్‌లో పర్యటిస్తానని, వీలైనంత త్వరలో రోడ్డు పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను కూడా పూర్తి చేస్తామన్నారు. అవసరమున్న చోట రోడ్లు, పైప్ లైన్‌లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులను త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, తమకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్, యాదగిరి గౌడ్, అనిల్, నర్సింహ, శ్రీరామ్ రెడ్డి, నర్సింగరావు, సత్యనారాయణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీని కలిసిన గోపన్‌పల్లి వాసులు



ఎమ్మెల్యే గాంధీతో హఫీజ్‌పేట ప్రకాష్‌నగర్‌కాలనీ సగర సంఘం నాయకులు

'కమ్యూనిటీహాల్'కు సహకరించండి

హైదర్‌నగర్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట డివిజన్ ప్రకాష్‌నగర్ కాలనీకి చెందిన సగర (ఉప్పర) సంఘం వాసులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం అసోసియేషన్ సభ్యులు, సీనియర్ నాయకులు బాలింగ్ గౌతంగౌడ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పరసంఘం నాయకులు మాట్లాడుతూ, హఫీజ్‌పేట పరిసర ప్రాంతంలో 300 కుటుంబాలకు పైగా సగరులు నివసిస్తున్నారని, వారికి ఆమోద యోగ్యమైన కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తనవంతు సహాయక సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సగర సంఘం అధ్యక్షుడు వెంకట్రాములుసాగర్, గౌరవ అధ్యక్షుడు లక్ష్మీనారాయణసాగర్, తిరుపతయ్యసాగర్, రంగయ్యసాగర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

గోపన్‌పల్లిలో...

గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి గ్రామంలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానికులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ఎమ్మెల్యే గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. గోపన్‌పల్లిలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిచేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే, త్వరలో గ్రామంలో పర్యటిస్తామని పెండింగ్ పనులు పూర్తిచేయడంతో పాటు, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గౌతంగౌడ్, దాత్రినాథ్‌గౌడ్, యాదగిరిగౌడ్, అనిల్, నర్సింహ, శ్రీరామ్‌రెడ్డి, నర్సింగరావు, సత్యనారాయణ, జితేందర్, రాజేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో వెంకటపాపయ్యనగర్ కాలనీ అసోసియేషన్

పెండింగ్ పనులు పూర్తిచేస్తాం: వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను గురువారం వెంకటపాపయ్యనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి జనార్దన్‌రావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, సీసీరోడ్ల నిర్మాణ పనుల గురించి కార్పొరేటర్‌తో చర్చించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, వెంకటపాపయ్యనగర్ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందించామన్నారు. అదేవిధంగా కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో దేవేందర్, జీవన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటస్వామిగౌడ్, నరసింహులు, మహేందర్‌రావు, దయాకర్, బాలాజీ, విక్కీ తదితరులు పాల్గొన్నారు.



జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకుడు తిరుపతియాదవ్ తదితరులు

జలమండలి ఎండీని కలిసిన బీజేపీ నాయకులు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లిలో డ్రైనేజీ, తాగునీటి పనులకు నిధులు మంజూరు చేయాలని బీజేపీ నాయకులు అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం బీజేపీ నాయకుడు తిరుపతి యాదవ్ జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వివిధ పనులకు సంబంధించిన ప్రపోజల్స్‌పై ఎంపీ ఈటల రాజేందర్ రాసిన లేఖను ఎండీకి అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతియాదవ్ మాట్లాడుతూ, పనులకు కావాల్సిన రూ. 2.05కోట్ల నిధులను మంజూరు చేసేందుకు ఎండీ సుముఖత వ్యక్తం చేశారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యమూర్తి, అశోక్, రమేష్, అరుణ్, రాజు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి సత్కారం

బాలానగర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల నాగిరెడ్డి గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆయన శాలువాతో సత్కరించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.



గాంధీభవన్‌లో మహేష్‌కుమార్‌గౌడ్‌కు శాలువా కప్పి సత్కరిస్తున్న నాగిరెడ్డి



పొగాకు వాడకం వల్ల కలిగే అనార్థలను వివరిస్తున్న డీఎంహెచ్ఓ ఉమాగౌరి

పొగాకుకు దూరంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి

కూకట్‌పల్లి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు పొగాకుతో తయారయ్యే పదార్థాలకు దూరంగా ఉండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి అన్నారు. కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పొగాకు వాడకం వల్లే కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ, పొగాకు వాడకం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. ప్రతి పాఠశాల వద్ద 300 మీటర్ల వరకు పొగాకు నిషేధిత ప్రాంతంగా గుర్తించాలని సూచించారు. పొగాకు రహిత భారతదేశమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో పొగాకు వాడకం నిషేధిస్తామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శర్మ, దామోదర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, సుజాత, సక్కుభాయ్ తదితరులు పాల్గొన్నారు.



ఆరో ఫేజ్‌లో విద్యుత్ సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఈ చంద్రశేఖర్

విద్యుత్ సమస్యల పరిష్కారానికే 'బస్తీబాట'

టీజీఎస్పీడీసీఎల్ సైబర్‌సిటీ ఎస్ఈ చంద్రశేఖర్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు టీజీఎస్పీడీసీఎల్ సైబర్ సిటీ ఎస్ఈ చంద్రశేఖర్ తెలిపారు. బస్తీబాట కార్యక్రమంలో భాగంగా గురువారం వసంతనగర్ సెక్షన్ పరిధిలో ఆయన పాల్గొన్నారు. ఆరోఫేజ్, భగత్‌సింగ్‌నగర్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ అసోయేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని ఎస్ఈ తెలిపారు. ఎన్ఆర్ఎస్ఏలో ఓహెచ్ లైన్ ఏబీ కేబుల్, ఆరోఫేజ్‌లో 33కేవీ లైన్ ఓహెచ్ నుంచి యూజీ కేబుల్ కన్వర్షన్ ప్రతిపాదనలకు వెంటనే చర్యలు తీసుకుంటామని ఎస్ఈ హామీనిచ్చారు. కార్యక్రమంలో ఏడీఈ ఆదినారాయణ, ఏఈ వాణి, ఎస్ఎల్ఐ రామ్మోహన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ గేటెడ్ కమ్యూనిటీలోని వరసిద్ధి వినాయక దేవాలయం ప్రథమ వార్షికోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి.గురువారం హోమం, 108 కలశాల్లో పంచామృతాలతో మహా అభిషేకం నిర్వహించారు. మహాహారతి, మంత్రపుష్పం అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

శ్రీధర్‌స్వామికి డాక్టరేట్



రామానుజం శ్రీధర్‌స్వామి

హైదర్‌నగర్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ డా.సుబ్రహ్మణ్య స్వామి ఆధ్వర్యంలో వ్యాకరణ ప్రౌడనోరమాయ కృతవ్యాఖ్యాయ సమీక్షాత్మక మధ్యాయనమ్ ప్రౌడమామెరన్ పై జగన్నాతాయ వ్యాఖ్యాన విభాగంలో రామానుజం శ్రీధర్‌స్వామి డాక్టరేట్ సాధించారు. న్యూబోయిన్‌పల్లి సికింద్రాబాద్‌కి చెందిన రామానుజం శ్రీధర స్వామి పీహెచ్‌డీ తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధిని సంస్కృత కళాశాలలో డిగ్రీ వరకు చదువుకొని అనంతరం ఓయూ నుంచి ఎంఏ సంస్కృతం, తెలుగులో పట్టా సాధించడమే కాకుండా ఇప్పుడు పీహెచ్‌డీ సాధించారు. శ్రీధరస్వామి డాక్టరేట్ సాధించడంపై సంస్కృత కళాశాల ప్రధానాచార్యులు డా.బానోత్ సురేందర్ నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.



కేపీహెచ్‌బీ పీఎస్‌లో బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

హైదర్‌నగర్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఛలో బస్‌భవన్ కార్యక్రమం చేపట్టడంతో గురువారం బీఆర్ఎస్ నాయకులను కేపీహెచ్‌బీ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, నాయకులు పాతూరి గోపీ, రాజేష్‌రాయ్, దినేష్ నాయుడుని అరెస్ట్ చేసి కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.



మాజీ కార్పొరేటర్ రంగారావును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

మాజీ కార్పొరేటర్ హౌస్ అరెస్ట్

హైదర్‌నగర్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ఛలో బస్‌భవన్ కార్యక్రమంలో భాగంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావును కూకట్‌పల్లి పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం బస్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందని, మహిళలకు ఫ్రీ బస్సు అని చెప్పి ఈ విధంగా చార్జీలు పెంచడం అన్యాయమన్నారు. పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.



రాయదుర్గం పీఎస్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సాయిబాబా, నాయకులు

సాయిబాబా ముందస్తు అరెస్ట్

రాయదుర్గం, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): బస్సు చార్జీల పెంపునకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో బస్‌భవన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది. దీంతో గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను ఆయన నివాసంలో ముందస్తుగా అరెస్ట్ చేసి రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

బోర్డు మార్చరూ..?



సికింద్రాబాద్ నుంచి బోరబండకు 10వై, బై, ఎఫ్, 10ఎఫ్ నంబర్లతో పలు సర్వీసులు ఉన్నాయి. అందులో కొన్ని సికింద్రాబాద్ నుంచి బోరబండ మీదుగా పర్వత్‌నగర్ వరకు వెళ్తున్నాయి. కానీ ఆర్టీసీ అధికారులు పర్వత్‌నగర్ బోర్డు పెట్టకపోవడంతో ప్రయాణికులు బస్సు ఎక్కడం లేదు.

\- అల్లాపూర్, (ఆంధ్రజ్యోతి)



కంగ్రాట్స్.. నవీన్‌యాదవ్

కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించిన సందర్భంగా నవీన్‌యాదవ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు బేరి రామచంద్రయాదవ్

-గచ్చిబౌలి, (ఆంధ్రజ్యోతి)